## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్ తొలి ఆకాంక్ష



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠాభ్యుదికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 103 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## వేగంగా మామునూరు
# విమానాశ్రయ నిర్మాణం

- ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం
- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హన్మకొండ,నవంబరు29 : వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా

2 లో

## ఎనర్జీ ఉంటేనే
# పెట్టుబడులు



- స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్

2 లో



## 16 ఏండ్ల క్రితం
# ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### - ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 29 : దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009

2 లో

## దేశ సేవలో ప్రాణాలు
# కోల్పోయిన వారు స్మరణీయులు

### - వీరనారి అవార్డుల ప్రదానోత్సవంలో సిపి సజ్జన్నార్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను మర్చిపోకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. సైనిక్‌పురి ఎంకే రావు మెమోరియల్ హాల్లో శనివారం బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండో పాక్ యుద్ధంలో అనేకమంది అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించు కోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 51 మంది మాజీ సైనిక ఉద్యోగులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు

2 లో

## ఐబొమ్మ రవి నుంచి
# కీలక సమాచారం సేకరణ

### - ఐ అంటే ఇంటర్నెట్ అని వివరించిన రవి
### - మూడు రోజుల కస్టడీ అనంతరం చంచల్‌గూడకు తరలింపు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : ఐబొమ్మ పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ' అని ఈ కేసులో అరెస్టయిన ఇమంది రవి వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు.

2 లో

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం

### - వెంటనే క్షమాపణలు చెప్పాలి: ఎమ్మెల్యే అనిరుధ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : కోనసీమపై తెలంగాణ నాయకుల దిష్టి పడిందని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అనడం తప్పు మాత్రమే కాదు, దారుణమని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎప్పుడూ మేము ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికే మద్దతు ఇచ్చామని, రెండు రాష్ట్రాలు సౌహార్దంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటామన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర విభజన అడ్డుపడిందంటే మాత్రం ఊరుకోమన్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల గురించి, తెలంగాణ ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడితే

2 లో

## రేవంత్ సొంతూరులో
# సర్పంచ్ ఏకగ్రీవం

### - పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం



(ఆకాంక్ష న్యూస్)

కొడంగల్, నవంబరు 29 : సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు..

2 లో

# దీక్షా దివస్ పేరుతో డ్రామాలు

### - బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ సీతక్క



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబరు29 : బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లని.. అధికారం పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని డిమాండ్ చేశారు. అది చెపివుంటే ప్రజలు గమనించే వారని అన్నారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము 10 రోజులపాటు కార్యక్రమాలు

2 లో

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

### - సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ - తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 29 : రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే

11 లో

# భూములు అమ్ముకునే కుట్ర

- గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం
- సిఎం రేవంత్‌పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు



(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, నవంబరు 29 : గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియా తో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్

2 లో

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

### - అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం
### - ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు
### - అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి
### - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్

2 లో



# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

## - కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు
## - కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు
## - కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 29 : కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు.

# సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

## - కమ్యూనికేషన్ యాప్స్ కట్టడికి రంగం సిద్ధం
## - సిమ్ బైండింగ్ తప్పనిసరి చేస్తూ కేంద్రం ఆదేశాలు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబరు 29 : సైబర్ నేరగాళ్లు వెబ్, ఇతర వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అర్టటై వంటి కమ్యూనికేషన్ యాప్స్ ద్వారా కాల్స్ చేయకుండా కట్టడికి కేంద్రం రంగంలోకి దిగింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది. కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫై యూజర్ ఎంటిటీస్గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ సిమ్ మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు. ప్రస్తుతం యూపీఐ పేమెంట్ యాప్స్ సిమ్ ఉంటేనే సేవలందిస్తున్నాయి.

# దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వారు స్మరణీయులు

మొదటిపేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీసు శాఖ మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఐటీ సెంట్రల్ ఇన్వెస్ట్ గేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. సెన్సేషనల్ కేసులతో పాటు కీలక కేసులను సీఐటీకి బదిలీ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సాధారణ కేసులతో సంబంధం లేకుండా సీఐటీ టీమ్ ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని భావిస్తున్నారు పోలీస్ ఉన్నతాధికారులు. కేసు దర్యాప్తు దగ్గర నుంచి కోర్టులో ఛార్జ్ షీట్స్, ట్రయల్ వరకు సీఐటీ టీమ్ మానిటర్ చేసే విధంగా అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# దీక్షా దివస్ పేరుతో డ్రామాలు

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నామని.. వీటిని అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని అన్నారు. అమరులు పోయారు ..వారి కుటుంబాలు పోయాయని అన్నారు. కానీ బిఆర్ఎస్ నేతలు మాత్రం కోట్లకు పడగలెత్తారని మండిపడ్డారు. ఆ పార్టీ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం.. లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని మంత్రి అన్నారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో ఆమెపై అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరయ్యారు.

# ఐబొమ్మ రవి నుంచి కీలక సమాచారం సేకరణ

మొదటిపేజీ తరువాయి

డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వెల్లడించాడు. శనివారంతో నిందితుడి రెండో విడత కస్టడీ పూర్తయ్యింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని 3 రోజులపాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో ఒ అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి



ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బిసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు. కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు.ప్రజాసేవ చేసేఅవకాశం కోసం సర్పంచి పోటీలో నిలబడినట్లు జ్యోతి తెలిపారు.

# రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి

మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం

మొదటిపేజీ తరువాయి

సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కోట్లు రూపాయల స్కామ్ చేసిన సందర్భాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో వారి భరతం పడతామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో అభిమానులు ఉన్నారని, ఆయన సినిమాలను తెలంగాణ ప్రజలు ఎప్పుడూ బహిష్కరించ లేదని గుర్తుచేశారు. ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

మొదటిపేజీ తరువాయి

ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. కృష్ణానది నీళ్ల పంపకంపై ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా ట్రిబ్యునల్ ముందు మూడు రోజులుగా వాదిస్తుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఈ విషయంపై మాట్లాడటం లేదు. తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచాలని చూడొద్దు. తెలంగాణ రావడంతోనే మన రాష్ట్రం పచ్చని మాగాణిగా మారి పంటలు పండుతున్నాయి. రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ పోరాట చరిత్ర ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం దీక్ష దివస్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదిస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

మంథని. నవంబర్ 29(ఆకాంక్ష) : దీక్షా దివస్ ను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### - టీయుడబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో ధర్నా



పెద్దపల్లిటౌన్. నవంబర్ 29(ఆకాంక్ష) : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే ఐజెయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే మహా ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు వంశీ విధ్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె శ్రీనివాస్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విదేశీ గడ్డపై మంథని వాసికి సత్కారం



మంథని. నవంబర్ 29(ఆకాంక్ష) : క్రికెట్ కామెంటేటర్, క్రీడా విశ్లేషకులు సుధీర్ మహావాది ని దుబాయ్ లోని బిట్స్ పిలానీ విశ్వవిద్యాలయంలో ప్రముఖ మాజీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా సుధీర్ మహావాది సుధీర్, విజయవిజయ్ లతో కలిసి క్రికెట్ కామెంట్రీ చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. క్రికెట్ వ్యాఖ్యానంలో సుధీర్, విజయ్ లు మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన కొనియారు. బిట్స్ పిలానీ దుబాయ్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ముఖ్య అతిధి గా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని వాసి సుధీర్ మహావాది కమెంనాటేటర్ కం ఆంకర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంలో సుధీర్ మహావాది ని లెజెండరీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ అభినందిస్తూ సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఈవెంట్లో సుధీర్ మహావాది విజయ్ లను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం విశేషం అని పేర్కొన్నారు.

# రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ చరిత్ర నిలుస్తుంది

### - నియంతృత్వానికి, ప్రజాస్వామ్య పోరాటానికి నిలువుటద్దమే తెలంగాణ ఉద్యమం...

### - నవంబర్ 29 అంటే ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాల రోజు...

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంచలన వ్యాఖ్యలు



పెద్దపల్లిబ్యూరో. నవంబర్ 29(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగిన దీక్ష దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏకధాటిగా సీఎం రేవంత్ రెడ్డి, పిసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, మూల విజయ రెడ్డి, దాసరి ఉష, గంట రాములు, కౌశిక్ హరి, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ముందుగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి నేతలు నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జిల్లా పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... నవంబర్ 29 అంటే ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాల రోజు. తెలంగాణ పోరాటానికి కొత్త దిశనిచ్చిన రోజు అని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర పాలనలో జరిగిన నియంతృత్వానికి, ప్రజాస్వామ్య పోరాటానికి నిలువుటద్దమే తెలంగాణ ఉద్యమమని స్పష్టం చేశారు.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష గమనాన్ని వివరించిన ఆయన కరీంనగర్ నుంచి బయల్దేరిన కేసీఆర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. రోడ్డు మీదే దీక్ష ప్రారంభించడంతో బలవంతంగా ఖమ్మం జైలుకు తరలించారు. అక్కడి నుంచే చరిత్ర రాసారు" అన్నారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడంతో డిసెంబర్ 3న నిమ్స్‌కు తరలించారని, అక్కడి నుంచే ఆయన ఇచ్చిన "తెలంగాణ వస్తే జైత్రయాత్ర, రాకపోతే నా శవయాత్ర" పిలుపు ప్రజల్లో ఆవేశాన్ని రగిలించిందని గుర్తుచేశారు.అప్పటి అఖిలపక్ష సమావేశం, డిసెంబర్ 8న కేంద్రం తీసుకున్న నిర్ణయం ఈ పరిణామాలన్నీ కేసీఆర్ దీక్ష ఫలితమేనని, 2014 జూన్ 2న తెలంగాణ రూపుదిద్దుకోవడం ఆయన అహర్నిశ శ్రమకు ముద్ర పెట్టిందని చెప్పారు.ఇది ఎవరు చెరిపినా చెరిగేది కాదు%ా% కేసీఆర్ చరిత్ర శాశ్వతం" అని ఠీవిగా అన్నారు.ఇక పిసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై ఉద్యమంలో ఆయన ఎక్కడ ఉన్నాడు? నేడు అజ్ఞానిగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఆంధ్ర పాలకులతో కలిసి తెలంగాణ ఉద్యమకారులపై గన్ పెట్టిన చరిత్ర రేవంత్‌దే" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ పరిమళాన్ని చెరిపేస్తోందని, బతుకమ్మ చీరలకు రాంరాం పెట్టి ఇందిరమ్మను తెలంగాణ తల్లిగా చూపించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అన్ని తుంటరి మాటలేనని, ప్రజలను మోసగించారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ప్రతి రంగంలో తెలంగాణ తనం వెలిగింది. ఆయనే పోరాట యోధుడు, ఆయనే సాకారకర్త. రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ చరిత్ర నిలుస్తుందని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు.

## చెక్ డ్యామ్ ధ్వంసంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



పెద్దవల్లిటౌన్,నవంబర్ 29(ఆకాంక్ష) : పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల మధ్య మానేరు నదిపై రూ. 24 కోట్లతో నిర్మించిన గుంపుల– శంభునిపల్లి చెక్ డ్యామ్ ధ్వంసం కావడంపై రాజకీయ ఆరోపణలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మానుకోవాలని, దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో మొదలైన ప్రకృతి వనరుల విధ్వంసం, ముఖ్యంగా ఇసుక దోపిడీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కొనసాగుతోందని ఆరోపించారు. నవంబర్ 22న ఇరిగేషన్ డీఈ రూ. 3 కోట్ల ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేయగా, నవంబర్ 23న తీసిన ఫోటోలలో జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చినట్లు కనిపిస్తున్నాయని ఆధారాలను సురేష్ రెడ్డి చూపారు. చెక్ డ్యామ్ కూలడానికి పేలుడే కారణమా లేక గత ప్రభుత్వంలో జరిగిన నాణ్యతా లోపమా అనేదానిపై నిపుణుల కమిటీని, సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యామ్ పేల్చివేయడం వల్ల వాగులో నీరు లేకుండా పోయి, భూగర్భ జలాలు పడిపోయాయని, రబీ పంట కోసం నాటు వేసుకున్న రైతులకు నీటి భద్రతపై ఆందోళన నెలకొందని తెలిపారు. కూలిపోయిన చెక్ డ్యామ్‌లను పునర్నిర్మించాలని, వాటి నిర్వహణకు మరియు నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం కూడా అందజేస్తున్నామని తెలిపారు.

## పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

### ముదిరాజ్ మహాసభ నాయకుల డిమాండ్

(ఆకాంక్ష న్యూస్)

యాదాద్రి భువనగిరి, నవంబర్ 29 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలో డిసెంబర్ 1న నిర్వహించే పోలీస్ కిష్టయ్య సంస్మరణ దిన వర్ధంతి వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు పెంట నరసింహ, కొలుపుల హరినాథ్, ఇట్ట బోయిన గోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ దీక్ష అరెస్టుతో ఎక్కడ తెలంగాణ రాకుండా పోతుందో అన్న ఆందోళనతో పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని ఆత్మ బలిదానం చేసి ఉవ్వెత్తున ఉద్యమాన్ని ఎగసిపడేలా చేశాడని అన్నారు.



## రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

మంథని. నవంబర్ 29(ఆకాంక్ష) : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న చెకుముకి జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విక్రాంత్, మణిచరణ్, సుశ్రుతలు అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా జరిగిన టాలెంట్ టెస్టులో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల నుంచి మండల స్థాయి విజేతలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 12 ,13 ,14 తేదీలలో కరీంనగర్ వేదికగా జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలు– టాలెంట్ టెస్టులో పాల్గొననున్నారు. అద్భుత ప్రతిభ చూపి మంథని బాలికల ఉన్నత పాఠశాల ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసిన విద్యార్థి బృందానికి, గైడ్ టీచర్ శంకరయ్య, శ్రీకాంత్ , పద్మలకు ప్రధానోపాధ్యాయులు సుమలత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

### - ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్




పెద్దపల్లిటౌన్. నవంబర్ 29(ఆకాంక్ష) : రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని పెద్దపెల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. శనివారం జమాత్–ఎ–ఇస్లామీ హింద్, పెదపల్లి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔరోబిందోస్ కాకతీయ, రైజింగ్ సన్, లక్ష్ ఐడియల్, ఫరాన్ మోడల్ స్కూల్‌తో పాటు క్రెసెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు రోడ్లపై జాగ్రత్తగా నడుచుకోవడం బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ హై జావెద్, జిల్లా అధ్యక్షులు ఎం.ఎ. మోయిూద్ లు మాట్లాడుతూ చిన్ననాటి నుండే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి ట్రాఫిక్ పాటించేలా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు షోయబ్ ఉల్లా ఖాన్, ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజైఫ్ ఉద్దిన్, యూనిట్ అధ్యక్షులు సయ్యద్ మతీన్నద్దిన్, మొహమ్మద్ జమీర్, సయ్యద్ ఇమ్రాన్, మొహమ్మద్ హమీద్, షైఖ్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, హదీ, బాషు, రహీమ్, రౌఫ్ తదితర సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలి

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - ఖని ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, నవంబర్ 29 : డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఏం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సిఅధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# పాపన్నపేట మండలంలో నామినేషన్ల సందడి

## - సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్లతో మండలం జనసంద్రం

మెదక్. నవంబర్ 29(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో శనివారం పూర్తిగా ఎన్నికల మయం అయింది. మండలంలో ఉన్న మొత్తం 23 గ్రామపంచాయతీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల చివరి రోజు కావడంతో ఉదయం నుంచే కార్యకర్తల రద్దీ పెరిగింది. వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ రంగులతో, నినాదాలతో, వాహనాల కాన్వాయాలతో మండల కేంద్రం ఒక రకంగా పండుగ వాతావరణాన్ని తలపించింది. అభ్యర్థులను అనుచరులు పూలదండలతో తీసుకువస్తూ నామినేషన్ కేంద్రం వద్ద కిక్కిరిసిన పరిస్థితి కనిపించింది. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు.

ప్రతి పంచాయతీ నుండి అభ్యర్థులు వరుసగా హాజరుకావడంతో రెవెన్యూ కార్యాలయం, మండల సమిష్టి కార్యాలయ పరిసరాలు మొత్తం జనసంద్రంగా మారిపోయాయి. ఎన్నికల ప్రక్రియ చివరి రోజు కావడంతో మరి కొంత మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా ముందుకు వచ్చి నామినేషన్లు దాఖలు చేయడం విశేషం. మధ్యాహ్నం తర్వాత కూడా కార్యకర్తల రద్దీ తగ్గకపోవడం గమనార్హం. మొత్తం మీద పాపన్నపేట మండలం నేడు ఎన్నికల సందడి, రాజకీయ రంగులతో కళకళలాడింది.

# నారాయణ పాఠశాల విద్యార్థుల మానవతా సేవ

## - థాంక్స్ గివింగ్ డే సందర్భంగా అనాథాశ్రమంలో సేవా కార్యక్రమం







గోదావరిఖని. నవంబర్ 29(ఆకాంక్ష) : గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు శనివారం థాంక్స్ గివింగ్ డే సందర్భంగా మానవతా స్ఫూర్తిని చాటుకున్నారు. మానవసేవే మాధవసేవ" అనే భావాన్ని ఆచరణలో నిరూపిస్తూ చిన్న మనసులతో అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం, దుస్తులు, అవసరమైన వస్తువులు అందించారు. నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణారెడ్డి, ఏజీఎం చైతన్య రావు సూచనల మేరకు ప్రిన్సిపల్ రజని, ఇన్‌చార్జి ఏవో శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ముందుగానే తమ పోషకులతో మాట్లాడి, తమకు తోచిన విధంగా ప్రేమాభిమానాలతో దుస్తులు, వస్తువులు సేకరించి పాఠశాల నిర్వాహకులను అందజేశారు. తదుపరి వీటిని గాంధీనగర్‌లోని అనాథాశ్రమానికి తీసుకెళ్లి, ఆశ్రమ యాజమాన్యం రాజయ్య ఆధ్వర్యంలోని పిల్లలకు అందజేశారు. విద్యార్థులు అక్కడి చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై, మదర్ తెరిసా ఆశయాలకు అనుగుణంగా మానవతా విలువలను ప్రతిబింబించారు. చిన్నారుల నుంచి లభించిన ప్రేమాభిమానాలు, ఆనందభావాలు అక్కడే ఉన్న ప్రతి ఒక్కరినీ అలరించాయి. అనంతరం యాజమాన్యం మాట్లాడుతూ...తెలిసి తెలియని వయసులో కూడా విద్యార్థులు ఇంతటి ఔదార్యంతో స్పందించడం పాఠశాలకి గర్వకారణం. ఇది మా విద్యార్థుల నుండి అనాథ పిల్లలకు అందించిన చిన్న కానుక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ.రజని, వైస్ ప్రిన్సిపల్ స్వర్ణలత, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## - త్వరలో సంఘాల భేటి సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

## - మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి

హైదరాబాద్. నవంబర్ 29(ఆకాంక్ష) : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పి రాధిక, గుడిగ రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర



రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ కు సైతం వినతిపత్రాలు అందజేశారు.

# ఉద్యోగవిరమణ అనంతరం కుటుంబానికి సమయం కేటాయించండి


## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




గోదావరిఖని. నవంబర్ 29(ఆకాంక్ష) : సమాజం క్షేమాన్ని తమ కుటుంబ సుఖశాంతుల కంటే ముందుగా భావించి, నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై పనిచేసేది పోలీసులు మాత్రమేనని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులను శనివారం ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగవిరమణ పొందుతున్న ఏఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమిషనరేట్ అర్మడ్ బెల్లంపల్లి అధికారిని సీపీ అంబర్ కిషోర్ ఝా పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ%ొ% విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, కొన్ని సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేసేది పోలీసులు మాత్రమేనన్నారు. వీరి సేవలు రేపటి తరం పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉద్యోగవిరమణ అనంతరం పోలీస్ అధికారులు ఆరోగ్యం కోసం యోగా, వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు కుటుంబ సభ్యులకు సమయాన్ని కేటాయించి సుఖ సంతోషాలతో జీవించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీవిరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పోలీసులు పాల్గొన్నారు.

# చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన కేసీఆర్

## -రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని. నవంబర్ 29(ఆకాంక్ష) : తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్ది... తెలంగాణ నలుదిశలను ఏకం చేసీ ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని రణగర్జన చేసిన రోజే దీక్ష దీవస్ అని మాజీ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. దీక్ష దీవాస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్ని వర్గాలను ఒక్కత్రాటిపైకి తెచ్చి సకల జనుల సమ్మెతో డిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను ఎప్పటికీ మరువలేం చరిత్రలో మరచిపోలేని ఈరోజు నంబర్ 29 అన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షకు దిగిన రోజు చరిత్రలో మర్చిపోలేన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డ గుర్తుంచుకోవాల్సిన రోజు దీక్షా దివాస్ అన్నారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందని త్యాగాల పునాదుల మీద తెలంగాణ వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామని ఇప్పుడున్న కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ జనగామ కవిత సరోజినీ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ , బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ దొమ్మేటి వాసు,జక్కుల తిరుపతి, నారాయణదాసు మారుతి పిల్లి రమేష్ నీరటీ శ్రీనివాస్ గుంపుల లక్ష్మి గుర్రం పద్మ కోడి రామకృష్ణ కిరన్ జీ చింటూ యాసర్ల తిమ్మెతి ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

## - యాదవ సంఘం నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

(ఆకాంక్ష న్యూస్)

ఖమ్మం/ఇల్లెందు, నవంబర్ 29: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18శాతం ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాదులోని శుభం కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి-డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ-ఏలో చేర్చాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు.






# కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రకటన

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, నవంబర్ 29 : కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రకటన సాధ్యమైందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 16,వ దీక్షా దివస్ సందర్భంగా శనివారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ లతో కలిసి జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ...2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు. ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి ఆశయాలను నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉండి పనిచేస్తుందని అన్నారు. 16 సంవత్సరాలు గడిచినా, తెలంగాణ కోసం చేసిన ఆ దీక్షా స్ఫూర్తి మరింతగా పెరిగిందని, అదే భావంతో ప్రజాసేవను కొనసాగించడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని, అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తమ ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించుకొని, తెలంగాణ కోసం తీసుకున్న ప్రతిజ్ఞను మళ్లీ మరొక్కసారి గుర్తుచేసుకున్నారు. 2009 నవంబర్ 29,న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు. ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఉద్యమ కాలంలో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్నారని, నవంబర్ 29, 2009 లో కరీంనగర్ నుండి సిద్దిపేట దీక్ష శిబిరంకు వెళు_న్న కేసీఆర్ ను కరీంనగర్ లో అరెస్ట్ చేసినా కూడా జైలులో కూడా దిక్ష చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ ప్రకటన చేస్తున్నామని చెప్పడం కేసీఆర్ దిక్ష ఫలితమేనన్నారు. నవంబర్ 29,న దీక్ష దివాస్ కార్యక్రమం చేపట్టడం..ఆనాటి ఉద్యమ సమయంలో కేసీఆర్ ఏ పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమ కాంక్ష కోసం ప్రపంచం వ్యాప్తంగా ప్రజలు భాగస్వామ్యం అయినారని, ఎన్నో సార్లు అరెస్ట్ కావడం జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీ రామ రక్షా అని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, మళ్ళి వచ్చేది మన పార్టీ అని కార్యకర్తలు అందరు సమిష్టిగా పని చేయాలనీ పేర్కొన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్న దీక్ష దివస్ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, ధర్మపురి మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ సంగి సత్తమ్మ, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివకేసరి బాబు, కోరుట్ల మండల బిఆర్ఎస్ అద్యక్షుడు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచాలి

## - గర్భిణీలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

(ఆకాంక్ష న్యూస్)



యాదాద్రి భువనగిరి, నవంబర్ 29 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని , తదనుగుణంగా గర్భిణులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామ పల్లె దవాఖానని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీ లో బాగంగా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి శ్రావణి కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్ గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి శ్రావణి కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు.సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి వివిధ రకాల సమస్యలు పై ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఏ. ఎన్.ఎం లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పల్లె దవాఖానలో ఎంత మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని అడిగి రెగ్యులర్ గా చెకప్ కు వస్తున్నారా లేదా చూసుకోవాలని ఆశ వర్క్ లకు తెలిపారు. ఈ నెలలో ఏమైనా డెలివరీలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం మర్యాల గ్రామంలో పశు ఆరోగ్య ఉప కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు ఆసుపత్రికి పశువులను తీసుకొని ఎంత మంది వస్తున్నారని ఆరా తీశారు. టీకాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, ప్రతి మూగ జీవాలకు గ్రామ గ్రామాన సమయానికి టీకాలు వేయాలన్నారు. అనంతరం మర్యాల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ...ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల్లో కొనుగోలు పూర్తి అవుతుందని అడిగి తెలుసుకోని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు.కేంద్రానికి సరిపోను లారీలు వస్తున్నాయా అని అడిగారు.కేంద్రంలో సరిపోను గన్ని బ్యాగ్ లు ఉన్నాయా అని అడిగి లారీలలో లోడ్ చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి

## - ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి
## - ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
## - పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన

(ఆకాంక్ష న్యూస్)





జగిత్యాల, నవంబర్ 29 : ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏవిదంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వైద్యులు, ఆశవర్కర్, ఏఎన్ఎం, సూపర్వైసర్ల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియం త్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి వైద్యులు వినోద్, రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ భూమేష్, శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్, రబ్బానీ రియాజ్, సాజిద్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

**పలు స్కానింగ్ సెంటర్ల తనిఖీ..**

స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని, లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని, అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెపిస్తామని, వారు శిక్షార్హులేనని ఉప వైద్యాదికారి జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.






# తెలంగాణ దశ దిశ ను మార్చిన దీక్షా దివస్

## - బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), నవంబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దశ దిశ ను 'దీక్షా దివస్' మార్చిందని బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం బిఆర్ఎస్ నాయకులు హరిష్ రెడ్డి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా హరిష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత వేల పుటల బృహత్ గ్రంథం అని అన్నారు. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు ఉన్నాయన్నారు. రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్ అని అన్నారు.అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం అని,అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ పదకొండు రోజులన్నారు.ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, ఒక్క కేసీఆర్‌కు తప్ప ఎవరికీ ఉండదన్నారు. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించి, ఢిల్లీని వణికించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రమణ రెడ్డి, రవి నాయక్, బక్కి కిషన్, మెరుగుచంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి, రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అతారుద్దిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు, సిగిరి రాము, నడిపల్లి సాయి, షరీప్, తిరుమల్, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్, కొండ సురేష్, అనిల్, పోయిల రవి, శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులలో ఫస్ట్.! వేతనాల చెల్లింపులలో లాస్ట్..!

## - ప్రతి నెల 7వ తేదీ లోగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి
## - కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్

(ఆకాంక్ష న్యూస్)



కోల్‌సిటి (గోదావరిఖని), నవంబర్ 29 : సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల ఏడవ తారీఖులోపు వేతనాలు చెల్లించాలని సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఇచ్చిన ఆదేశాలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు.కాంట్రాక్ట్ కార్మికులను అనేక రకాలుగా వేధించడంలో సింగరేణి యాజమాన్యం ఫస్ట్ ఉందని వేతనాల చెల్లింపు విషయం లో లాస్ట్ ఉందని ఆయన విమర్శించారు.తమకు సంబంధించిన సమస్త పనులు చేయించుకోవడంలో ముందున్న యాజమాన్యం వారికి వేతనాలు చెల్లించడంలో మాత్రం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నదని తెలిపారు ప్రతినెల వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిన సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్లకు బాసటగా నిలుస్తూ వేతనాలు అడుగుతున్న కాంట్రాక్టు కార్మికులపై మాత్రం వేధింపులకు దిగుతున్నదని అయన వాపోయారు. ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కార్మికులకు ఇవ్వవలసిన వేతనాలు వెంటనే ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు.



# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

## - రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
## - పదవి విరమణ పొందిన అధికారులకు సన్మానం

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), నవంబర్ 29 : ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబసభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారిని పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో శనివారం సిపీ సత్కరించారు. పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమీషనరేట్ అర్మ్డ్ బెల్లంపల్లి ని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవ దంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించా లన్నారు.ఇప్పటి నుండి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించి,సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని సీపీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్ పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్ మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 29 : రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు -2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టిజిఆర్ఎసి) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ రాజేశ్వర్ లతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చని, ఇతర బ్యాంకు శాఖలలో అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారుల సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 29 : కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం-1966ను మార్చి నూతన విత్తన చట్టం-2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్యం



## ఈ 3 డ్రింక్స్ తాగితే క్యాన్సర్ జన్మలో రాదట! హార్వర్డ్ డాక్టర్ చెప్పిన కీలక విషయం

క్యాన్సర్..ఈ పేరు వింటే చాలామంది గుండెల్లో వణకుపుడుతుంది. ఒకప్పుడు క్యాన్సర్ ని ధనవంతుల రోగంగా పరిగణించేవాళ్లు.. అయితే ఇప్పుడు మారిన ప్రజల జీవనశైలి,ఆహార అలవాట్లు కారణంగా అందరినీ టెన్షన్ పెడుతుంది. క్యాన్సర్ లో రకరకాలు ఉన్నాయి. కొన్ని రకాల క్యాన్సర్లు అయితే చివరి స్టేజ్ దాకా బయటపడవు. కనీసం దాని లక్షణాలు కూడా కనబడుతుంది. తీరా క్యాన్సర్ వచ్చింది అని తెలుసుకునే సరికి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం మనదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. అయితే మనం క్యాన్సర్ బారిన పడకూడదంటే వెంటనే మన జీవనశైలి,ఆహార అలవాట్లను మార్చుకోవడం తప్పనిసరి. రుచిగా ఉందని ఏది పడితే అది తినడం, ఏది పడితే అది తాగడం వంటి అలవాట్లను వెంటనే మార్చుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. అయితే భవిష్యత్తులో మీరు క్యాన్సర్ బారిన పడకూడదు అంటే మీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేయాల్సిందే. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫుడ్స్ తినడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే 3 రకాల డ్రింక్స్ గురించి హార్వర్డ్ ట్రైన్డ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో ఓ వీడియో ద్వారా సూచించారు. డాక్టర్ సేథీ చెప్పిన ఆ 3 యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఏవో ఇక్కడ చూడండి. యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఇవే గ్రీన్ టీ డాక్టర్ సేథీ ప్రకారం.. గ్రీన్ టీ తరచుగా తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో క్యాన్సర్ తో పోరాడటానికి సాయపడే కాటెచిన్ మాచా అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కాబట్టి ప్రతి రోజూ గ్రీన్ టీ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ప్రమాదానికి చెక్ పెట్టవచ్చు. గ్రీన్ స్మూతీ భవిష్యత్తులో క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ ఆకుపచ్చ కూరగాయలతో చేసిన స్మూతీలను తాగాలని డాక్టర్ సేథీ చెబుతున్నారు. ఇందుకోసం పాలకూర, దోసకాయ, కాలే ఆకుకూర,అల్లం,వాము అన్నీ కలిపి గ్రైండ్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. ఈ గ్రీన్ స్మూతీ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండి ఉంటుంది. దీనిని రోజూ తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని డాక్టర్ సేథీ చెప్పారు. పసుపు పాలు మన వంటగదుల్లో తప్పనిసరిగా ఉండే పదార్థాం పసుపు. ఈ పసుపు మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. క్యాన్సర్ ప్రమాదాన్ని ఇది చాలావరకు తగ్గించగల పవర్ ఫుల్ పదార్థాం పసుపు. పసుపులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలున్నాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలో సాయపడుతుంది. పసుపులో ఉండే కుర్కుమిన్ అనే సమ్మేళనం శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. డాక్టర్ సేథీ సూచించిన ప్రకారం పసుపు పాలను ఎలా తయారుచేయాలంటే..ఒక గ్లాసు బాదంపాలలో పసుపు,నల్ల మిరియాల పొడిని కలిపి తాగవచ్చు.

## ఎముకలకు పుష్టి,ఎన్నో అనారోగ్యాలకు సంజీవని 'గోంద్ లడ్డు'..ఎలా చేసుకోవాలంటే






మనదేశంలో ముఖ్యంగా నార్త్ ఇండియాలో అత్యంత ప్రజాదరణ పొందిన, పోషకమైన వంటకాల్లో గోంద్ లడ్డు ఒకటి.సాధారణంగా దీన్ని చలికాలంలో ఎక్కువగా తయారుచేస్తుంటారు. మిగతాకాలాల్లో కూడా దీన్ని తయారుచేస్తుంటారు. ఇది కేవలం రుచికరమైన తీపి వంటకం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేసే ఒక బలవర్ధకమైన ఆహారం. సంప్రదాయబద్ధంగా ప్రసవం తర్వాత స్త్రీలకు, అలాగే చలికాలంలో శరీరానికి వెచ్చదనాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచడానికి,ఎముకలకు పుష్టినిచ్చే ఈ లడ్డూలను తయారుచేస్తారు. గోంద్ లడ్డు తయారీకి సాధారణంగా ఇంట్లో లభించే, సులభంగా దొరికే పదార్థాలు అవసరం అవుతాయి. ఈ పదార్థాలన్నీ పోషకాలతో నిండి ఉంటాయి. గోంద్ లడ్డూని మీ ఇంట్లోనే సలుభంగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

గోంద్ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు -గోంద్ -బాదంపప్పు -జీడిపప్పు -ఖర్బూజ గింజలు -నెయ్యి -గసగసాలు -ఎండుకొబ్బరి తురుము -గోధుమ పిండి -బెల్లం.

గోంద్ లడ్డు తయారీ విధానం -ముందుగా పావు కప్పు బాదంపప్పు,పావుకప్పు జీడిపప్పులను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. మొత్తం కలిపి అరకప్పు ఉండాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 1 కప్పు ఎండుకొబ్బరి తురుము వేసి మీడియం మంట మీద 2-3 నిమిషాలు వేయించి ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే 2 టేబుల్ స్పూన్ల గసగసాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే పావు కిలో నెయ్యిలో కొంత వేసి అందులో కట్ చేసుకున్న డ్రైఫ్రూట్స్, 2 టేబుల్ స్పూన్ల ఖర్బూజ గింజలు కూడా వేసి 1 నిమిషం తక్కువమంట మీద వేయించి తీసి పక్కన పెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేశాక ఇందులో 100 గ్రాముల గోంద్(అకాసియా గమ్)వేసి వేయించాలి. గోంద్ వేగి సగ్గుబియ్యంలా పొంగుతుంది. అప్పుడు దాన్ని తీసి ఓ ప్లేట్ లో పెట్టుకోండి. -వేయించిన గోంద్ చల్లారిన తర్వాత దాన్ని మిక్సీ గిన్నెలో వేసి 2-3 సార్లు పల్స్ ఇస్తూ చేసుకుంటే చాలు. -ఇప్పుడు స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేసి అందులో 100 గ్రాముల గోధుమ పిండి వేసి మంచి రంగు,సువాసన వచ్చేదాకా కలుపుతూ వేపుకోవాలి. -గోధుమపిండి మంచి సువాసన వస్తున్న సమయంలో దాన్ని వేయించి అన్నీ పెట్టుకున్న ప్లేట్ లో వేసేయండి. మక్సీలో పల్స్ చేసుకున్న గోంద్ కూడా ఇందులో వేసి మొత్తం అన్నీ కలిసేలా కలుపుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి అందులో 250 గ్రాముల బెల్లం తరుము వేసి ఓ తీగ పాకం వచ్చేదాకా మరిగించాలి. పాకం చిక్కగా ఉన్నప్పుడు అందులో అర టేబుల్ స్పూన్ యాలకల పొడి,అర టేబుల్ స్పూన్ సొంటి పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆపేసేయండి. -ఇప్పుడు బెల్లం పాకంలో వేయించిన పదార్థాల మిశ్రమం మొత్తం వేసేసి బాగా కలిపి 5 నిమిషాలు పక్కన ఉంచండి. -మిశ్రమం కొంచెం వేడిగా ఉన్నప్పుడే చేతికి నెయ్యి రాసుకొని కొంచెం కొంచెం మిశ్రమాన్ని తీసుకొని అడ్డూల్లా చుట్టుకోండి. అంతే గోంద్ లడ్డు రెడీ.

## ఘాటుగా,కారంగా..మిగిలిపోయిన అన్నంతో ఘుమఘుమలాడే తమలపాకు రైస్



మిగిలిపోయిన అన్నంతో ఎగ్ ఫ్రైడ్ రైస్, పులిహోర,టమాటో రైస్ వంటివి చేసుకునే బదులు ఓ సారి తమలపాకు రైస్ రెసిపిని ట్రై చేయండి. ఘాటుగా కారంగా ఘుమఘుమలాడుతూ చాలా రుచిగా ఉంటుంది తమలపాకు రైస్. మిగిలిపోయిన అన్నం అనే కాదు అప్పటికప్పుడు వండిన అన్నంతో కూడా ఇది ప్రిపేర్ చేసుకోవచ్చు. లంచ్ బాక్సులకి కూడా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఆరోగ్యానికి బోలెడంత మేలు చేసే తమలపాకులతో చేసే ఈ రైస్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా ప్రిపేర్ చేసుకోవాలో ఇక్కడ చూడండి. తమలపాకు అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు -పల్లీలు -ఎండుమిర్చి -తమలపాకులు -ఉల్లిపాయలు -ఆయిల్ -ఉప్పు -పసుపు -జీలకర్ర -ఆవాలు -నువ్వులు -మినపప్పు -వెల్లుల్లి.

**తమలపాకు రైస్ తయారీ విధానం** -ముందుగా స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో 10 వెల్లుల్లి రెబ్బలు, 2 టేబుల్ స్పూన్ల మినపప్పు వేసి మినపప్పు మంచి సువాసన వచ్చి రంగు మారే సమయంలో ఇందులో 5 ఎండుమిరపకాయలు వేసి వేపండి. -ఇప్పుడు అందులో రెండున్నర టేబుల్ స్పూన్ల నువ్వులు వేసి చిట్లనిచ్చి స్టవ్ ఆఫ్ చేసేయండి. -తర్వాత ఈ మిశ్రమం మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిగా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద అదే గిన్నె పెట్టి అందులో 4 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేసి అందులో పావు కప్పు పల్లీలు వేసి ఎర్రగా వేగనిచ్చాక ముప్పావు టీస్పూన్ జీలకర్ర, ముప్పావు టీస్పూన్ ఆవాలు, 1 కప్పు ఉల్లిపాయ తరుగు, రుచికి సరిపడా ఉప్పు, చిటికెడు పసుపు వేసి వేపుకోండి.ఉల్లిపాయలు మెత్తబడిన తర్వాత అందులో 5 తమలపాకుల సన్నని తరుగు వేసి మూడు నిమిషాలు వేపుకోండి. ఎక్కువగా వేపితే తమలపాకుల్లోని ఘాటు,సువాసన పోతాయని గుర్తుంచుకోండి. -తర్వాత అందులో వండిన అన్నం లేదీ మిగిలిపోయిన అన్నం,గ్రైండ్ చేసుకున్న పొడి వేసి పెద్ద మంట మీద 2-3 నిమిషాలు కలబెడుతూ ఉండండి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే తమలపాకు అన్నం రెడీ.

## టీ,కాఫీ బదులు ఇది 1 కప్పు తాగితే చాలు.. జన్మలో హాస్పిటల్ గుమ్మం తొక్కరు!




సగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలు -బెల్లం -సగ్గుబియ్యం -మఖానా -బాదంపప్పు -పిస్తాపప్పు -నెయ్యి -యాలకలు -కుంకుమ పువ్వు

సగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీ విధానం -ముందుగా పెద్ద సైజులో ఉండే అరకప్పు సగ్గుబియ్యం కనీసం 2 గంటలు నీళ్లలో నానబెట్టండి. -తర్వాత స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో అరకప్పు తురిమిన బెల్లం వేసి,ఇందులోనే పావు కప్పు నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. జస్ట్ బెల్లం కరిగిన తర్వాత 1 నిమిషం వేడి చేసా గిన్నెను పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేశాక 1 కప్పు ఫూల్ మఖానా వేసి ఫ్రై చేసుకోండి. 3-4 నిమిషాలు కలుపుతూ బాగా ఫ్రై చేసిన తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న పాన్ లోనే మూడున్నర కప్పుల పాలు(750 %ఎశ్రీ%) పోసి అవి పొంగువచ్చేదాకా మరిగించుకోవాలి. -పాలు మరగడం ప్రారంభమయ్యాక అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి కలపండి. ఇందులో కొంచెం కుంకుమ్మ పువ్వు కూడా వేసి బాగా కలుపుతూ ఉడికించాలి -ఇదే సమయంలో ఓ మిక్సీ గిన్నెలో 10 బాదంపప్పులు, 1 టీస్పూన్ పిస్తా పప్పు, 4 యాలకలు వేసి మెత్తని పొడిలా గ్రైండ్ చేసుకోండి. -సగ్గుబియ్యం ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసుకున్న బాదం పిస్తా పొడిని వేసి బాగా కలిపి 1-2 నిమిషాలు ఉడికించాక ఇందులో సన్నగా తరిగిన 5 బాదంపప్పు ముక్కలు,ఫ్రై చేసి ఉంచిన ఫూల్ మఖానా వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. -కొద్దిగా చల్లారిన తర్వాత ఈ పాయసంలో ముందుగా తయారుచేసుకున్న బెల్లం సిరప్ ని వడకట్టి పోసి బాగా కలపండి. అంతే టేస్టీ సగ్గుబియ్యం మఖానా ఖీర్ రెడీ.

# సినిమా న్యూస్



## మేమిద్దరం మంచి స్నేహితులం మాత్రమే...!



2025లో బాలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ హిట్ చిత్రాలు చాలా తక్కువ. ఇండస్ట్రీ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో వచ్చిన సినిమా సయ్యారు. కొత్త నటీనటులతో రూపొందిన సయ్యార సినిమా బాలీవుడ్ బాక్సాఫీస్‌కి ఊపిరి పోసినట్లుగా హిట్ మూవీగా నిలిచింది. సూపర్ హిట్ టాక్‌ను దక్కించుకోవడం మాత్రమే కాకుండా వసూళ్ల విషయంలో సరికొత్త రికార్డ్‌లను నమోదు చేసిన విషయం తెల్సిందే. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో వచ్చిన భారీ చిత్రాలు వందల కోట్ల నష్టాలను మిగిల్చిన సమయంలో వచ్చిన సయ్యార సినిమా ఆ సంస్థకు పూర్వపు ఉత్తేజంను తెచ్చి పెట్టింది. మొత్తంగా బాలీవుడ్‌కి సయ్యార సినిమా మంచి జోష్‌ను తెచ్చి పెట్టింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి సయ్యార సినిమాలో నటించిన అహన్ పాండే, అనీత్ పడ్డాలు ఓవర్ నైట్ స్టార్స్‌గా మారి పోయిన విషయం తెల్సిందే. హీరో హీరోయిన్‌గా అహన్ పాండే, అనీత్ పడ్డాలు ఒక్కసారిగా దక్కించుకున్న క్రేజ్ తో వరుస ఆఫర్లు దక్కుతున్నాయి. ఇదే సమయంలో సినిమాకు సంబంధించిన సక్సెస్ వేడుకల్లో, అవార్డ్ ఫంక్షన్స్‌లోనూ వీరిద్దరూ కలిసి కనిపిస్తున్నారు. అంతే కాకుండా వీరి కాంబోలో మరో రెండు మూడు సినిమాలు వస్తాయనే వార్తలు బాలీవుడ్ సర్కిల్స్ నుంచి వినిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో అహన్ పాండే, అనిత్ పడ్డాలు ప్రేమలో ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఇద్దరి మధ్య రొమాంటిక్ సీన్స్ నడుస్తున్నాయని ఏకంగా బాలీవుడ్ లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం ప్రేమగా మారి ఉంటుందని, ఇద్దరిని చూస్తుంటే అది నిజమే అనిపిస్తోంది అంటూ నెటిజన్స్, ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. తాజాగా ఈ విషయమై అహన్ పాండే క్లారిటీ ఇచ్చాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. సయ్యార సినిమా కోసం మేము ఇద్దరం కలిసి వర్క్ చేశాం, ఆ సమయంలోనే స్నేహం ఏర్పడింది. ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇద్దరి కెమిస్ట్రీ బాగుంది. అంతే కాని ఇద్దరి మధ్య రొమాంటిక్ సంబంధం ఉందని వస్తున్న పుకార్లు మాత్రం నిజం కాదు. కెమిస్ట్రీ పండితే లవ్ ఉన్నట్లుగా ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించాడు. మరోసారి బల్లగుద్ది మరీ చెబుతున్నాను అంటూ తాము ఇద్దరం మంచి స్నేహితులం మాత్రమే అని క్లారిటీ ఇచ్చాడు. అంతే కాకుండా ప్రస్తుతం తాను సినిమాలపై మాత్రమే ఫోకస్ పెట్టాను అని, ఇతర ఏ విషయాల గురించిన ఆలోచన లేదు అని చెప్పుకొచ్చాడు. మీడియాలో వస్తున్న పుకార్లు ఇకపై అయినా ఆగాలి అని కోరుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. అయితే మీడియాలో పుకార్లు మాత్రం కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. జులై 18, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సయ్యార సినిమా యూత్ ఆడియన్స్ ను ఆకట్టుకుంది. దాంతో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ సైతం థియేటర్లకు వచ్చే విధంగా నిలిచింది. అందుకే ఈ ఏడాది మేటి చిత్రాల జాబితాలో సయ్యార సినిమా నిలిచింది. 2004లో వచ్చిన ఒక కొరియన్ మూవీ ఆధారంగా ఈ సినిమాను రూపొందించారని తెలుస్తోంది. ఈ సినిమాలో అహన్ పాండే, అనీత్ పడ్డాల పాత్రలు మన పక్కన ఉన్నట్లుగా అనిపిస్తాయి. దర్శకుడు మోహిత్ సూరి విభిన్నమైన సింపుల్ స్క్రీన్ ప్లేతో సినిమాను నడిపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.


## ధనుష్ మూవీ.. తెలుగు విషయంలో ఎందుకలా చేశారో?

కోలీవుడ్ స్టార్ నటుడు, టాలెంటెడ్ హీరో ధనుష్.. వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అటు హీరోగా.. ఇటు డైరెక్టర్ గా బిజీగా గడుపుతున్నారు. రీసెంట్ గా తేరే ఇష్క్ మే మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు ఆనంద్ రాయ్ దర్శకత్వం వహించారు. మరోసారి ధనుష్ తో ఆయన వర్క్ చేశారు. సినిమాలో ధనుష్ సరసన కృతి సనన్ హీరోయిన్ గా నటించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్, కిషన్ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ నిర్మించారు. నవంబర్ 28వ తేదీన హిందీ, తమిళం భాషల్లో గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా విడుదల చేశారు. అయితే రొమాంటిక్ డ్రామాగా రూపొందిన తేరే ఇష్క్ మే సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ ను అందుకుందనే చెప్పాలి. హిందీలో మొదటి రోజు రూ. 16.06 కోట్లు రాబట్టిన ఆ మూవీ.. తమిళంలో దాదాపు రూ. 70 లక్షలు రాబట్టింది. ఇండియా మొత్తంగా దాదాపు రూ. 18 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. దీంతో తేరే ఇష్క్ మే మూవీ.. సాలిడ్ ఓపెనింగ్స్ ను రాబట్టిందనే చెప్పాలి. ముఖ్యంగా అనేక నగరాల్లో మంచి ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్ లో కూడా అదిరిపోయే రీతిలో కలెక్షన్స్ లెక్కలు కనిపించాయి. అయితే ఇప్పుడు తెలుగు డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ చేసి ఉంటే ఇంకా మంచి వసూళ్లు వచ్చేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. నిజానికి తేరే ఇష్క్ మే.. తెలుగులోనూ రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. అమర




కావ్యం అనే టైటిల్ ను కూడా అనౌన్స్ చేశారు. కానీ ఏం జరిగిందో తెలియదు. థియేటర్స్ లో విడుదల చేయలేదు. అయితే హిందీ రొమాంటిక్ జోనర్ మూవీస్ ను హైదరాబాద్ మూవీ లవర్స్.. ఎంతో ఇంట్రెస్ట్ గా థియేటర్స్ లో చూస్తారు. ఇది ఎప్పటి నుంచి జరుగుతున్న విషయమే. అది తెలిసినా కూడా మేకర్స్.. వచ్చి ఎలాంటి ప్రమోషన్స్ చేయలేదు. అలా జరిగి ఉంటే ఇంకా వసూళ్లు పెరిగేవి. ఇప్పటికైనా మించిపోయింది లేదని చెప్పాలి. హైదరాబాద్ వచ్చి పోస్ట్ ప్రమోషన్స్ నిర్వహిస్తే కచ్చితంగా లాభం ఉంటుంది. మరి తేరే ఇష్క్ మే మేకర్స్.. తెలుగు వెర్షన్ లో ఎందుకు ముందు అలా చేశారో.. ఇప్పుడు ఏం చేయనున్నారో వారికే తెలియాలి.

## హొయలు పోతున్న ముద్దుగుమ్మ



స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో 2019లో బాలీవుడ్ కి పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది, కానీ ఆ వెంటనే కరోనా కారణంగా సినిమా ఇండస్ట్రీ స్తంభించి... ఆమెకు మరిన్ని ఆఫర్లు రాలేదు. 2022లో విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన లైగర్ సినిమాలో ఈ అమ్మడు హీరోయిన్గా నటించింది. తెలుగుతో పాటు బాలీవుడ్ లోనూ ఆ సినిమాతో మంచి గుర్తింపు వస్తుందని చాలా ఆశ పడింది. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. సినిమా ప్రారంభమైనప్పటి నుండి తెలుగులోనూ ఆమె గురించి ప్రచారం జరిగింది, కానీ సినిమా విడుదలైన తర్వాత ఇలాంటి పాత్రను ఎలా అనన్య పాండే ఒప్పుకుంది అంటూ చాలా మంది విమర్శించారు. బాలీవుడ్ లోనూ ఈమెకి ఆ సినిమా కారణంగా నెగటివ్ రెస్పాన్స్ వచ్చింది. దాంతో సౌత్ నుండి మరిన్ని అవకాశాలు వచ్చినా కూడా అనన్య పాండే సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చింది. మెల్లమెల్లగా బాలీవుడ్లో సినిమాలు చేసుకుంటూ అక్కడ స్టార్ హీరోయిన్గా నిలదొక్కుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ సంవత్సరం ఇప్పటికే కేసరి చాప్టర్ 2 సినిమాలో నటించిన విషయం తెలిసిందే, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన దక్కించుకున్నప్పటికీ ఈమెకి నటిగా పరవాలేదు అన్నట్లు గుర్తింపును తెచ్చి పెట్టింది. వెండి ఏతెరపై మాత్రమే కాకుండా బుల్లి తెరపై కూడా ఈమె తన సత్తాను చాటేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ముఖ్యంగా కొన్ని రియాల్టీ షోలో పాల్గొనడం ద్వారా ఎప్పటికప్పుడు జనాలు కనిపిస్తూ వస్తోంది. బాలీవుడ్ లో ఈ అమ్మడు భవిష్యత్తులో మంచి స్టార్ హీరోయిన్గా వెలుగు వెలుగుతోంది అంటూ చాలా మంది నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్లే ఈ అమ్మడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే సోషల్ మీడియా ప్లాట్ఫారం ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ లో యాక్టివ్ గా కనిపిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్ లో ఈమె షేర్ చేసే ఫోటోలు కారణంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు వరుసగా అందాల ఆరబోత ఫోటో షూట్లని సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేస్తూ వస్తుంది. తాజాగా ఈ ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి ఈమె స్కిన్ షో చేసిన ప్రతి ఫోటో షూట్ సూపర్ హిట్ అన్నట్లుగా నిలుస్తాయి. ఈ ఫోటో షూట్ లో కూడా హొయలు పోతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. దాంతో ఈ అమ్మడి అందానికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు.

## కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు?



సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ఈ మధ్య వరుస ఫ్లాపులను ఎదుర్కొం టుంది. గత కొన్నాళ్లుగా కీర్తి నుంచి వచ్చిన ఏ సినిమాలూ తెలుగులో పెద్దగా ఆడటం లేదు. రీసెంట్ గా కీర్తి నటించిన రివాల్వర్ రీటా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాలతో రిలీజైన రివాల్వర్ రీటా కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయింది. స్వయంగా కీర్తి సురేష్ ఈ చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొని సినిమాను ప్రమోట్ చేసినప్పటికీ అది కూడా ఏ మాత్రం మెరుగైన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఇంకా చెప్పాలంటే చాలా మందికి అసలు ఆ సినిమా ఒకటి రిలీజైంది అని కూడా తెలియదు. దానికి తోడు సినిమాలో కంటెంట్ కూడా పెద్దగా క్లిక్ అవకపోవడంతో రివాల్వర్ రీటా మొదటి రోజే డిజాస్టర్ గా నిలిచింది. రివాల్వర్ రీటా రిజల్ట్ తో కీర్తి మరోసారి తన ఖాతాలో ఫ్లాపును వేసుకుంది. దీంతో కీర్తి తనకు సక్సెస్ ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూస్తోంది. మొన్నామధ్య కీర్తి తెలుగులో చేసిన ఉప్పు కప్పురంబు సినిమా కూడా డైరెక్ట్ గా ఓటీటీలో రిలీజవగా, అది కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక రఘుతాత మూవీ కూడా అంతే, సినిమా కూడా ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కాగా కీర్తి భోళాశంకర్ తర్వాత తెలుగులో డైరెక్ట్ సినిమాలు చేసింది లేదు. పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న కీర్తి సురేష్ ఇప్పుడా గ్యాప్ ను పూరించాలని వరుస సినిమాలను లైన్ లో పెట్టి అందులో భాగంగానే రివాల్వర్ రీటాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తే, అది కాస్తా ఫ్లాపుగా నిలిచింది. ప్రస్తుతం కీర్తి విజయ్ దేవరకొండ సరసన దిల్ రాజు బ్యానర్ లో ఓ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అయినా కీర్తికి మంచి సక్సెస్ ను అందిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com